మహబూబ్‌నగర్ నాగర్‌కర్నూల్ జోగులాంబగద్వాల్ నారాయణపేట వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

శనివారం 4 మే 2024 పేజీలు 8

- కండువా మారగానే మాటతీరులో మార్పు
- నిన్న దొరగడీని కూలుస్తానన్నాడు
- నేడు అదే దొరకు పాదాభివందనం
- హిందూ మనోభావాలతో చెలగాటం
- మేధావికి రాజకీయ మరకలు

# వ్యక్తి గత ఇమేజ్ వర్కవుట్ అయ్యేనా?

**నా**గర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి ప్రకటన నాటకీయ పరిణామాల మధ్య జరిగింది. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో ఛావు దెబ్బతిన్న బిఆర్ఎస్ పార్టీనుండి పార్లమెంటు స్థానానికి పోటీకి పాతనేతలు విముఖత చూపినట్లు ప్రచారం జరిగింది. ఐతే అనూహ్యంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తెరపైకి రావడంజరిగింది. అనూహ్యంగా అనేకన్నా నాటకీయ పరిణామాలమధ్య ఆర్ఎస్‌పి తెరపైకి వచ్చారు. తొలుత బిఎస్‌పి, బిఆర్ఎస్‌లు పొత్తు ఖరారయినట్లు ప్రకటనలు రావడం పొత్తులో భాగంగా నాగర్‌కర్నూల్ స్థానంనుండి ఆర్ఎస్ ప్రవీణ్‌కుఆర్ పోటీ ఖరారు అయినట్లు ప్రకటనలు వెలువడ్డాయి. అనూహ్యంగా అది రద్దు కావడంతో బిఎస్‌బి రాష్ట్ర అద్యక్షుడుగా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ కండువా కప్పుకున్నాడు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు.

**– నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:**



పూరి గుడిసెలోంచి కెసిఆర్‌ను ప్రశ్నిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి(ఫైల్)



బిఆర్ఎస్ కండువా కప్పుకుంటున్న ఆర్ఎస్‌పి

### ఆర్ఎస్‌పి వ్యక్తి గత చరిష్మాతో ప్రచారం..

దశాబ్దకాలంగా అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నేతల ఆగడాల వల్లే ఆపార్టీ ఓటమికి ప్రధాన కారణం అన్న విషయం జగద్విదితం. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవికాని హామీల వల్లే ప్రజలు మోస పోయి కాంగ్రెస్ వైపు మొగ్గు చూపారన్న వాదన పూర్తిగా వాస్తవం కాదన్న విషయం, రాష్ట్ర నాయకత్వం పైనేకాకుండా నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో అధికారం వెలగబెట్టిన నేతల అవినీతి అక్రమాలు ,నోటి దురుసు ,పోలీస్ వేదింపులే వారి ఓటమికి ప్రధాన కారణం అన్న విషయాన్ని ఇప్పటికి ఆపార్టీ నేతలు అంగీకరిస్తున్న దాఖలాలు లేవు. అది అలా ఉంచితే ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థిగా నియోజక వర్గ రాజకీయ ముఖ చిత్రంలో కొత్త వ్యక్తి అయిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యక్తి గత ఇమేజ్‌నే ఎక్కువగా సోషల్ మీడియా వేదికగానూ బహిరంగ సభల్లోనూ ప్రధాన ప్రచారాస్త్రంగా ప్రయోగిస్తున్నట్లు పలువురు భావిస్తున్నారు. ఐతే వ్యక్తి గతంగా, విద్యాపరంగా, ఉద్యోగ విధినిర్వహణ పరంగా మచ్చలేని వ్యక్తిగా ఆయన మేధోశక్తినిగానీ పనితీరును గానీ ఏఒక్కరూ ఎత్తిచూపడం లేదన్నది నిఖార్సయిన నిజం.ఇదే క్రమంలో ఉద్యోగానికి రాజీనామా చేయడం బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకే రాజకీయ రంగ ప్రవేశం అంటూ చెబుతూ వచ్చిన ఆయన పార్టీ మార్పు ఉద్యగంలో ఉన్నప్పుడు వచ్చిన కొన్ని ఆరోపణలు, అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి ఓడిన ఆయన నెలల సమయంలోనే పార్టీ మార్పు, బిఎస్‌పిలో ఉన్న సమయంలో మాట్లాడిన మాటలు, అందుకు విరుద్దంగా నేడు బిఆర్ఎస్ అభ్యర్థిగా వ్యవహరిస్తున్న తీరుపై వస్తున్న విమర్శలు తక్కువేంకావు. ఎంత మేధావులైనా రాజకీయాల్లోకి వస్తే ఇంతేలే అన్న చందంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వ్యవహారం ఉందన్న విమర్శల మాటేంటన్న ప్రశ్న కూడా రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

### కండువా మారగానే మాటతీరులో మార్పు..

కండువాలు మార్చడం, నిన్నతిట్టిన నోటితోనే నేడు పొగడటం అన్నది నేటిరాజకీయాల్లో సర్వసాధారణమైన ప్రక్రియ. ఐతే ఇలాంటి వ్యవహారాలుకేవలం రాజకీయాల్లో తలపండినవారూ, రాజకీయాలే వృత్తి ప్రవృత్తిగా కొనసాగుతున్న వారికి షరామామూలే కానీ విద్యావంతుడు, ఉన్నత ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి దళిత పేద వర్గాలకు ఎంతో సేవ చేశాడని చేయడానికి రాజకీయాల్లోకి వస్తున్నానని చెపుతున్న మేధావి వర్గానికి చెందిన వ్యక్తిగా ఆయనకు ఇది ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్న ఉదయిస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు తన ఉన్నత పదవికిరాజీనామా చేసి తన ప్రాంతంవారికి సేవ చేసేందుకు అంటూ బహుజన సమాజ్ పార్టీలో చేరి రాష్ట్ర అద్యక్షుడుగా కొనసాగారు. ఆపార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యేగాకూడా పోటీ చేశాడు. బిఎస్‌పి రాష్ట్ర అద్యక్షుడుగా ఓ ప్రైవేట్ హెలికాప్టర్‌లో రాష్ట్రమంతా సుడిగాలి పర్యటనలు చేసిన ఆయన కెసిఆర్‌ను, బిఆర్ఎస్ పార్టీని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడు. పేపర్‌లీకేజీతో పాటు లక్షల కోట్ల

మిగతా 2లో

# రాహుల్ గాంధీ బహిరంగసభాస్థలి పరిశీలన

**- రాష్ట్ర ఎక్సైంజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



**ఎర్రవల్లి మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో నాగర్‌కర్నూల్ కర్నూలు పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగ గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలలో నిర్వహించే బారీ బహిరంగ సభకు ఈనెల 5వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాకు విచ్చేస్తున్న ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరవుతున్న ఎర్రవల్లి చౌరస్తాలో సభాస్థలిని శుక్రవారం రాష్ట్ర ఎక్సేంజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇంచార్జ్ సరిత తిరుపతయ్య,వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి. పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ మే 5న నడిగడ్డలో జరిగే పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బారీ బహిరంగ సభ విజయవంతం చేయుటకు జన సమీకరణ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జోగుల రవి. మాణిక్య రెడ్డి. నీలి శ్రీనివాస్. మద్దిలేటి. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మాట తప్పిన కాంగ్రెస్‌కి ఓటు వేస్తే నట్టేట ముంచుతారు



- జిల్లాలు రద్దుచేస్తే ప్రజల చేతిలో బస్మీపటలం అవుతారు
- జిల్లాల రద్దుపై కృష్ణారావు, చిన్నారెడ్డి స్పందించారేమి
- పోడు, కౌలు రైతుల రైతు బంధు ఏమైంది
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లాలు రద్దుచేస్తే ప్రజల చేతిలో బస్మీపట్టలం అవుతారని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తన స్వగృహంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలుకు, ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని చిత్తశుద్ధి ఉంటే హామీలు అమలు చేసి ఓటు అడగాలని డిమాండ్ చేశారు. జిల్లాల ఏర్పాటు పరిపాలన సౌలభ్యం కోసం ప్రాంత అభివృద్ధి కోసం పునర్విభజన అధ్యయనం చేసి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ప్రక్రియ వల్ల ప్రజల జీవన ప్రమాణాలు, ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. జిల్లాల రద్దుపై ముఖ్యమంత్రి స్పందించాలని లేకుంటే ప్రజాగ్రహం చవిచూడాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పోడు , కౌలు రైతులకు కె.సి.ఆర్ 4లక్షల 50వేల ఎకరాలకు పట్టాలు ఇచ్చి హక్కులు కలిపించిందని వారికి రైతు బంధు ఈ ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలు మాట తప్పిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలను నట్టేట ముంచుతారన్నారు. ఈ ఎన్నికలలో ఆలోచించి కె.సి.ఆర్

మిగతా 2లో

సూర్య
www.suryaa.com
శనివారం
4 మే 2024

## నట్టేట ముంచుతారు

(మొదటిపేజీ తరువాయి)

ఆశీర్వదించిన ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి,మన్నేపు రెడ్డి, నందిమల్ల అశోక్ పాల్గొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో 80 గ్రాముల గంజాయి పట్టివేత



**మక్తల్, మేజర్ న్యూస్:** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కాచువార్ గ్రామ శివారులో మహాలక్ష్మి దాబాలో వంట పని చేసే అనిల్ పాండే అనే వ్యక్తి మహారాష్ట్ర, రాష్ట్రానికి చెందిన వ్యక్తి దాబాలో పనిచేస్తూ గంజాయి అమ్ముతున్నాడు అన్న పక్క సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి పట్టుకోని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగింది. మక్తల్ యస్.ఐ భాగ్యలక్ష్మి రెడ్డి విచారణ అనంతరం అ గంజాయి 80 గ్రాములు ఉందని అక్రమంగా గంజాయి నిల్వ ఉంచి అమ్ముతున్న అనిల్ పాండే పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్.ఐ తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా గంజాయి పొలంలో గాని, పెరటిలో గాని పెంచిన మరియు నిల్వ ఉంచి అమ్మిన అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.ఐ హెచ్చరించారు.

## బాధితులకు ఫోన్లు అప్పగింత : బిఎస్సై రాజశేఖర్



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ గ్రామాల్లో పోగొట్టుకున్న ఆరు సెల్ ఫోన్లను బాధితులకు శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాజశేఖర్ అప్పగించారు. ఫోన్లను దొరికించుకుని తిరిగి బాధితులకు అప్పగించిన సైబర్ వారియర్ ఆంజనేయలును వెల్దండ సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ లు అభినందించారు. హెడ్ కానిస్టేబులు శ్రీనివాసులు, కానిస్టేబుల్లు హరిలాల్, మల్లేష్ ఉన్నారు.

## బాధిత కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో 17 వ వార్డు చెందిన గొర్ల తిరుపతి కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి భరోసా ఇచ్చారు. నిరుపేద కుటుంబాల్లో పుట్టిన గొర్ల తిరుపతి కొంతకాలంగా పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు, వార్డుకు చెందిన ఆటో రాజు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, పిడి జయానంద్, కుమార్, సురేష్, బషీర్, శశాంక్, సాగర్, విశ్వమ్, రాజులు గోర్ల తిరుపతి ఇంటికి వెళ్లి పరామర్శించి, అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకొని వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

# వర్కవుట్ అయ్యేనా?

(మొదటిపేజీ తరువాయి)

అవినీతి తదితర అరోపణలతో పలు అంశాలపై ఆయన అలుపెరగని పోరాటం చేశాడు.అదికారంలోకి వస్తే దొరగడీలను కూల్చివేస్తానంటూ ఘర్జించారు. ఆతర్వాత అదేబిఎస్పి బిఆర్ఎస్ పొత్తుకు యత్నించడమేగాక అది విఫలం కావడంతో నీలి జండాను వదిలి గులాబీ కండువాను కప్పుకున్నాడు. గులాబీనీడలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థిగా ప్రస్తుతం బరిలో నిలిచారు. నెలల తేడాలోనే జండాలు కండువాలు మార్చడం ఓ మేధావికి తగునా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేల ఆగడాలు అక్రమాలపై పోరు సలుపుతున్న ఇక్కడి బహుజన పార్టీకి మద్దతు పల్కుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను దూషించిన ఆర్ఎస్పి నేడు వారితో బుజం బుజం కలిపి ప్రచారంలో పాల్గొంటుండటం విషేశంగా మారింది. బిఎస్పి అద్యక్షుడిగా ఓ పూరిగుడిసెలోకి వెల్లి అక్కడి దీన పరిస్థితిని వివరిస్తూ కెసిఆర్ డబుల్ ఇండ్లను ఉటంకిస్తూ టిఆర్ఎస్‌కు ఓటు వేయవద్దనడమేగాక కెసిఆర్‌ను దూషించడం జరిగింది. ఆ వీడియోలు కూడా నేడు వైరల్ అవుతున్నాయి.

***కెసిఆర్‌కు పాదాభి వందనం..***

ఇదిలా ఉండగా కెసిఆర్‌పై ఎన్నొ విమర్శలు చేసిన ఆయన దొరల గడీలను కూల్చివేస్తానని, ఫాంహౌజ్‌ముట్టడిస్తామంటూ దళితుల ఆత్మ గౌరవానికి ప్రతీకనంటూ గొంతెత్తిన ఆయన నాగర్‌కర్నూల్‌లో జరిగిన కెసిఆర్ రోడ్డుషోలో తెలంగాణా జాతి పితగా అభివర్ణిస్తూ కెసిఆర్‌కు పాదాభివందనం అంటూ ప్రసంగాన్ని ప్రారంభించడం పలువుర్ని ఆశ్చర్య పరిచింది. గడీలను కూల్చివేసి దళిత పౌరుషం చూపిస్తానన్న ఆర్ఎస్పి చివరికి దళిత ఆత్మ గౌరవాన్ని దొరల పాదాల వద్ద తాకట్టు పెట్టాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇక తానా అంటే తందానా అన్నట్లు కెసిఆర్ సైతం తన ప్రసంగంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అలాంటి ఇలాంటి పోలీస్ అదికారి కాదంటూ ఎవరెస్టుశిఖరం ఎక్కించారు. మరి అలాంటి మంచి అదికారి ప్రజలకోసం రాజీనామాచేసి బిఎస్పి రాష్ట్ర అద్యక్షుడిగా ఉన్నప్పుడు ప్రజా సమస్యలపై పోరాటం చేసినప్పుడు ఇంట్లోనుండి బలవంతంగా తలుపులు బద్దలు కొట్టి సెల్యూట్ చేసిన పోలీసుల చేత ఎందుకు అరెస్టు చేయించినట్లు అన్న ప్రశ్న కూడా పలువురు లేవనెత్తుతున్నారు. అవసరాలకోసం రాజకీయ ప్రయోజనాలకోసం బొంతపురుగును కూడా ముద్దాడే పక్కా రాజకీయ నేత ఐన కెసిఆర్ అభ్యర్థులు కరువైన సమయంలో ఓ మేదావి దొరకడం అదృష్టంగా భావించి ఆర్ఎస్పిని పొగిడి ఉండవచ్చు కానీ సిద్దాంతలను వల్లే వేసే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ దళిత ఆత్మగౌరవాన్ని కించపరుస్తూ కెసిఆర్ కు పాదాభివందనం చేయడం ఏంటన్న విమర్శలకు దారి తీసింది. మేధావివర్గానికి చెందిన బిఆర్ఎస్అభ్యర్థి రాజకీయ ఉచ్చులో చిక్కుకుని అందరు రాజకీయ నేతల్లాగే వ్యవహరిస్తుండటం మచ్చగా మారింది. బిఎస్పి అద్యక్షుడిగా



నాగర్‌కర్నూల్ రోడ్‌షోలో కెసిఆర్‌కు పాదాభివందనం అంటున్న ఆర్ఎస్పి

నాగర్‌కర్నూల్ బహిరంగ సభకు హాజరయిన ఆర్ఎస్ప్రవీణ్‌కుమార్ స్థానిక ఎమ్మెల్యేను నల్లమట్టి దోపిడి దారంటూ దుయ్యబట్టాడు. నేడు రూటు మార్చాడు. ఇటీవల జరిగిన ఓ ప్రచార సభలో నిన్న తిట్టిన నేతనే పొగుడుతూ గురుకులాల ఏర్పాటు కోసం తనదగ్గరకు వచ్చినప్పుడల్లా అడిగేవాడంటూ చెప్పుకొచ్చారు.కండువా మారగానే చెడ్డొలందరూ ఎలా మంచి వారయ్యారన్న ప్రశ్న కూడా పలువురు వేస్తున్నారు. ఇక గురుకులాల అధిపతిగా ఉండగా స్వేరోస్ అనే ప్రైవేటు ఫోర్సును ఆర్ఎస్పి ఏర్పాటు చేశారు. ఐతే ఆ స్వేరోస్ కేవలం ఒక వర్గ ప్రయోజనాలకే పరిమిత మైందని వారు ఆడిందే ఆట పాడిందే పాట అన్న ఆరోపణలు వచ్చాయి. గురుకులాలో ప్రిన్స్‌పాల్స్ ఇతర సిబ్బందిని కూడా ఆర్ఎస్పి అండతో నియంత్రించేవారన్న ఆరోపణలుకూడా ఉన్నాయి. ఆమేరకు ఫిర్యాదులు కూడా వచ్చాయి.

***మనోభావాలతో చెలగాటం..*** గురుకులాల కార్యదర్శిగా, రాజకీయ నేతగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హిందువుల మనోభావాలతో చెలగాటం ఆడాడన్న ఆరోపణలున్నాయి.తాను హిందూ దేవుళ్లను నమ్మను, పూజించనంటూ దేవుళ్లపేర్లను పేరు పేరునా పల్కుతూ ప్రమాణం చేసిన ఆయన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిగా బరిలో నిలవగానే ఉగాది, శ్రీరామనవమి పండుగలకు శుభాకాంక్షలు తెల్పుతూ పెట్టిన సోషల్ మీడియా పోస్టింగ్‌లు కూడా చర్చనీయాంశంగా మారాయి. నిన్న ఒకలా నేడు ఒకలా మాట మారుస్తూ వస్తున్నాడంటూ ఒకవైపు విపక్షాలు విమర్శలు గుప్పింస్తుండగా మరోవైపు కేవలం ఆయన వ్యక్తి గత ఇమేజ్‌తోనే ఓట్లవేటకొనసాగుతుండటం ఎంతవరకు వర్కవుట్ అవుతుందో వేచిచూడాల్సి ఉంది.

# మహిళా సంఘాలకు భవనాలు లేకపోతే అది నాకే అవమానం

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహిళా సంఘాల సభ్యులు ఎక్కడో చెట్ల కింద కూర్చుని మీటింగ్ లు పెట్టుకుంటే అది నాకు అవమానమని, అందుకే ప్రతి మహిళా సంఘానికి భవనాలు నిర్మించి ఇచ్చే భాధ్యత నాదే ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. శుక్రవారం పట్టణంలోనీ 35 వ వార్డు కౌన్సిలర్ జాజి మొగ్గ నర్సింహులు రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుల మతాలకు అతీతంగా మహబూబ్ నగర్ జిల్లా ను మనం అభివృద్ధి చేసుకొనే అవకాశం 70 సంవత్సరాల తర్వాత మనకు ఆ భగవంతుడు ఇచ్చాడని రేవంత్ రెడ్డి రూపంలో మనకు ఆ అవకాశాన్ని మనం వినియోగించుకోవాలని , రేవంత్ రెడ్డి ఇప్పుడు మన పార్లమెంటు నియోజకవర్గానికి ఇంచార్జ్ గా ఉన్నారు కాబట్టి ఆయనకు బాసటగా నిలిచి రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి గెలిపించి రేవంత్ రెడ్డి కి బహుమతి గా ఇద్దాం అని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. మన పిల్లల భవిష్యత్తు కోసం మన పాలమూరు భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డి ని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపి అభ్యర్థి సతీమణి ఆశ్లేష వంశీచంద్ రెడ్డి, రాములు యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, బుద్దారం సుధాకర్ రెడ్డి, విజయ్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి సమక్షంలోకాంగ్రెస్‌లో చేరిన మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామనికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ సాక వెంకటయ్య కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటయ్య ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన సుమారు 60 మంది కార్యకర్తలు, నాయకులు శుక్ర వారం గాంధీభవన్ లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాక వెంకటయ్యతో పాటు పెద్దమందడి మండలం ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు దయ్యాల శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లెల చిన్నారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ వెంకటయ్య మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దమందడి ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దయ్యాల శేఖర్, సాక కృష్ణయ్య, రంజిత్ గౌడ్, బండి ప్రవీణ్, కావలి రవి, కావలి అంజి, తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్ మేట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవీ దేవాలయంలో శుక్రవారం కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి లో 10/10 జిపిఎ సాధించిన 8 మంది విద్యార్థులకు క్లాస్ మేట్ క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మెడల్, సర్టిఫికెట్ ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి కలిమిచర్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే ఉన్నత స్థాయికి ఎదుగుతారని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసింహారావు, శోభన్ బాబు, డివిజన్ ఉపాధ్యక్షులు శ్రీధర్, కృష్ణయ్య, సభ్యులు సంపత్ కుమార్, కిషన్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

## బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గా రాజశేఖర్ మాయని నియామకం



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన రాజశేఖర్ మాయని కల్వకుర్తి బీజేవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గా శుక్రవారం నియమితులయ్యారు. రాజశేఖర్ గతంలో బీజేవైఎం లో జిల్లా కార్యదర్శిగా పలు పదవులను సమర్థవంతంగా నిర్వహించడంతోపాటు పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించారు, ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ అసెంబ్లీ కో కన్వీనర్ గా నియమించడంలో సహకరించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లోజు ఆచారి, రాష్ట్ర బిజెపి మీడియా కన్వీనర్ అభిలాష్ రెడ్డి తో పాటు రాష్ట్ర జిల్లా నాయకులకు, మండల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు, పార్టీ అధిష్టానం సూచనల మేరకు గ్రామ, గ్రామాన పార్టీ బలోపేతం కోసం పని చేస్తానన్నారు, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామాలలో టీబి వ్యాధి సర్వే



**పానగల్, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రేమొద్దుల అన్నారం మహ్మదాపూర్ దొండయిపల్లి గ్రామాలలో శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఎమ్ ఎల్ హెచ్ పి డాక్టర్ మైథిలి తోపాటు వైద్య సిబ్బంది టీబీ వ్యాది గ్రస్తుల గుర్తింపు సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది పరీక్షల కోసం అనుమానితుల నుంచి తెమడను సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మైథిలి మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి వేళలో జ్వరం, స్వల్ప కాలంలో బరువుతగ్గుట, రాత్రి వేళలో చెమటలు పట్టడం లాంటివి టీబీ వ్యాధి లక్షణాలని తెలిపారు ఈ లక్షణాలు ఎవరికైనా ఉంటే వెంటనే ఆరోగ్యకేంద్రానికి వచ్చి పరీక్షలు చేసుకొని వ్యాధినిర్ధారణ అయితే వైద్యులు సూచించిన విధంగా మందులు వాడి వ్యాదిని నయం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్స్ రాంచందర్, సతీష్, రేవతి, నిర్మల, శాంతమ్మ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ జన జాతర సభ పూజ కార్యక్రమం చేసిన అలంపూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జోగుల రవి



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఈ నెల 5 న జరిగే జన జాతర సభకు సంబంధించి ఎర్రవల్లి లో రాహుల్ గాంధీ మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సంపత్ కుమార్ భారీ బహిరంగ సభ ప్రాంగణాన్ని శుక్రవారంపూజా కార్యక్రమం చేసి ప్రారంభించిన యువజన కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ జోగుల రవి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వేముల శ్యామ్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజ్ కుమార్ ఎండి ఇలియాస్ పాల్గొన్నారు

# బాల్య వివాహానికి పూర్తి బాధ్యత గ్రామ పంచాయతీ, సర్పంచ్ దే

### - రాజస్థాన్ హైకోర్టు




**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్:** బాల్య వివాహానికి పూర్తి బాధ్యత గ్రామ పంచాయతీ, సర్పంచ్ దేనని రాజస్థాన్ హైకోర్టు తీర్పునిచ్చిందని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశంలోఆమె మాట్లాడుతూ మే13, 2024 న అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా రాజస్థాన్ రాష్ట్రంలో జరగబోయే బాల్యవివాహాలను తక్షణమే నిషేధించేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ స్థాపకుడు భువన్ రిబ్బు రాజస్థాన్ హైకోర్టు లో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వే 2019-2021 ప్రకారం 20 నుండి 24 సంవత్సరాల వయస్సు మధ్య గల మహిళలను సర్వే చేయగా రాజస్థాన్ రాష్ట్రంలో దాదాపు 25% మహిళలందరికీ 18 సంవత్సరాలు నిండక ముందే వివాహం జరిగినట్టు /బాల్య వివాహం జరిగినట్టుగా జాతీయ ఆరోగ్య కుటుంబ సర్వేలో గుర్తించారు. ఈ ప్రజ ప్రయోజన వ్యాజ్యం లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా వివాహాలు చేయడం రాజస్థాన్ రాష్ట్రంలో ఒక పురాతన సాంప్రదాయం,ఇదే సందర్భంలో అధికంగా బాల్యవివాహాలు కూడ జరుగుతున్నట్లు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ గుర్తించిందన్నారు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ సంస్థ తెలిపిన వివరాల ప్రకారం రాజస్థాన్ రాష్ట్రంలో బాల్య వివాహాలు చాలా అధిక మొత్తంలో జరుగుతున్నట్టుగా రాజస్థాన్ హైకోర్టు దృష్టికి వచ్చిందన్నారు. బాల్యవివాహాలను నివారించవలసిన బాధ్యత గ్రామపంచాయతీకి అప్పగిస్తూ బాల్యవివాహాలు జరగకుండా, గ్రామ పంచాయితీ,సర్పంచులే పూర్తి బాధ్యత వహించాలని రాజస్థాన్ హైకోర్టు తన తీర్పులో పేర్కొంటూ రాజస్థాన్ ప్రభుత్వాన్ని ఆదేశించిందని తెలిపారు. తక్షణమే తన ఉత్తర్వులు అమలు పరచాలని ప్రభుత్వాన్ని ఆదేశించిందని ఆమె తెలిపారు. మన రాష్ట్రంలో కూడా ఇటువంటి చర్యలకు ప్రభుత్వం చొరవ చూపాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. దేశవ్యాప్తంగా 120 ఎన్జీవోలు బాలల హక్కుల కోసం, బాల్యవివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని వనపర్తి జిల్లా లో రూరల్ డెవలప్మెంట్ సొసైటీ , కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకు పూర్తిస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తు, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే తక్షణమే అక్కడికి చేరుకొని బాల్య వివాహాలను ఆపివేయడం జరుగుతుందని రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ అల్విన్, కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ కొమ్మ చంద్రశేఖర్, రజినీకాంత్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

### - ఓటు అడిగే నైతిక హక్కు బిజెపికి, బీఆర్ఎస్‌కు లేదు - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జక్కుల చిత్తరంజన్ దాస్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇస్తే మడమ తిప్పని నాయకుడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు, ఈనెల 13న జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కసిరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు, రైతులకు ఆగస్టు 15 లోపు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దని సూచించారు, ప్రజలంతా కాంగ్రెస్ వైపే ఉన్నారని, ఎన్నికల్లో 12 నుండి 14 స్థానాలు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు, ఉపాధి హామీ పథకం పేద ప్రజల కోసం అమలు చేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు, కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసమే ఆలోచించే పార్టీ అని పేర్కొన్నారు, ఆరున్నర కోట్లు అప్పు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ చేశారని మండిపడ్డారు, చేసిందేమీ లేక ప్రజలను మభ్య పెట్టేందుకు మళ్లీ ఓట్ల కోసం బస్సు యాత్ర చేపట్టడం విడ్డూరంగా ఉందని విమర్శించారు, ఎన్నికలు పూర్తయిన వెంటనే సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి అన్ని రంగాలలో కృషి చేస్తామన్నారు, ప్రత్యేకంగా కల్వకుర్తి నియోజవర్గంలో విద్య, వైద్యం పై దృష్టి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు, కెఎల్ఐ పూర్తి చేసి మరో 35వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని అన్నారు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకుండా ఈ ప్రాంతం పై పక్షపాతం చూపుతున్నదన్నారు, ఈ విషయంపై బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు, మతాలు, కులాల పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి ఓట్లు దండుకోవడం తప్ప అభివృద్ధి గురించి బిజెపి ఏనాడు పట్టించుకోలేదన్నారు, ఈ ప్రాంతంలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని దాని ద్వారా యువతకు ఎంతో ప్రయోజనం కలుగ నుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు, ఈనెల 5న గద్వాల జిల్లాలోని ఎర్రవెల్లి లో జరగనున్న జన జాతర సభకు ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, సభకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి, మంత్రులు తదితరులు హాజరవుతున్నట్లు చెప్పారు, అనంతరం మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ నేను మంత్రిగా ఉన్నప్పుడు మల్లు రవి ఎంపీగా ఉండి ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు, నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కె ఎల్ ఐ ఏర్పాటులో ఆయన పాత్ర ఎంతో ఉన్నదని అన్నారు, జెడ్పిటిసి గా సక్సెస్ కాని వ్యక్తి ఎంపీగా గెలిస్తే ఏమి చేస్తాడని దీనిని ప్రజలు గుర్తించాలన్నారు, రాములు ఎంపీ గా ఉండి ఏం ప్రాంతానికి చేసింది ఏమీ లేదని చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బీఎస్పీ లో ఉండి కెసిఆర్ ను తిట్టని తిట్టు తిట్టిన నేడు ఆయన పంచాణచేరి గొప్పగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమో ఆయనకే తెలియాలన్నారు, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు, డెమోక్రసీ, సెక్యులర్ భావాలు కలిగిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్నికల్లో మల్లురవి లక్ష్య మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, ఈ ప్రాంత వ్యక్తి సీఎం కావడం ఎంతో గర్వకారణం అని ఆయనకు మనందరం మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు, ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు, అనంతరం జడ్పీ వైస్ చైర్మన్, పిసిసి అధికార ప్రతినిధి బాలజి సింగ్ మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో కెసిఆర్ ప్రజలను మోసం చేయడం జరిగిందని మండిపడ్డారు, కెసిఆర్ ఎన్ని బస్సు యాత్రలు చేసిన తెలంగాణలో ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ లో చేరడం విడ్డూరంగా ఉందన్నారు, అనంతరం బిజెపి, బిఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు, పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మాజీ జెడ్పిటిసి అశోక్ రెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఇందిరా శోభన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, కౌన్సిలర్ ఎజాస్, బాలు నాయక్, నాయకులు మిరియాల శ్రీనివాస్ రెడ్డి, లాలు యాదవ్, బాల్ రెడ్డి, పర్షపాతం శేఖర్, సైదులు, సంతు యాదవ్, శ్రీకాంత్, శశి కుమార్ గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, పులిజాల చంద్రకాంత్ ఉన్నారు

## విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి

### - ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు




**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** దేశ ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతుల సందర్భంగా 2వ రోజు నిర్జీవం-జీవ పరిణామం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు బి.శ్రీనివాసులు, వివిధరాజకీయ పార్టీలు-సీపీఎం విశిష్టత అనే అంశంపై క్లాస్ ను ఎస్ఎఫ్ఐ మాజీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు బోధించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు మలినమయ్యాయని, రాజకీయ అవినీతి పెరిగిందని, ప్రజా సమస్యలు మరిచి దోపిడీకి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ ప్రజాస్వామ్య రక్షణకు విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, సాయి, భరత్, నిలొథ్పల్, శివ తదితరులు పాల్గొన్నారు.

## యువకులను అభినందించిన రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి



**వనపర్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని అంకురు గ్రామంలో బస్టాండ్ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేసిన యువకులు ఈ కార్యక్రమాన్ని వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి పృథ్వీరాజు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ జలంధర్ రెడ్డి మాట్లాడుతూ చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు యువకులను అభినందించారు. వడదెబ్బ గురించి, రోడ్డు హెల్మెట్ ధరించడం, సైబర్ నేరాల గురించి పై అవగాహన కలిగి ఉండాలని, చిన్నపిల్లలు ఈతకు వెళ్ళినప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఊర్లలో సీసీటీవీ ఏర్పాటు చేసుకోవాలని, దొంగల నుండి జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో రవి ,శేఖర్, ,బిసి రెడ్డి,యాదయ్య, నరసింహా, రంగారెడ్డి,%ం% రంగారెడ్డి, ఆంజనేయ రెడ్డి ,రామన్ గౌడు, వెంకటరెడ్డి, బాబు, నిరంజన్ గౌడ్, స్వామి యాదవ్ ఇతరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా ఉంటా : ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మృతుని కుటుంబానికి అండగా ఉంటానని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలో 17వ వార్డు పాత బజార్ చెందిన బోలమోని లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. వార్డుకు చెందిన ఎండి ముఖిద్ ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, పిడి జయానంద్ కుమార్, సురేష్, బషీర్, శశాంక్ సాగర్ ,విశ్వమ్, రాజు సామిల్‌లు బొలమోని లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు హామీ ఇచ్చారు.

# ఈనెల 3 నుండి ప్రారంభమైన హోమ్ ఓటింగ్






**వనపర్తి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల్లోనూ హోమ్ ఓటింగ్ నిర్వహించాలన్న ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లాలో మే, 3వ తేది నుండి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. శుక్రవారం నుండి ప్రారంభమైన ఈ ప్రక్రియ మే 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది. హోమ్ ఓటింగ్ కు మొత్తం 269 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరందరికీ సజావుగా ఇంటి వద్దనే ఓటు వేసే విధంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ మొత్తం 8 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి హోమ్ ఓటింగ్ కలిగి ఉన్న 7 మండలాల్లో ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి ఓటు వేయించే విధంగా రోజు వారి రూట్ మ్యాప్ లను సిద్ధం చేయించారు. మే 3 నుండి మే, 8 వరకు హోమ్ ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుంది. పోలింగ్ కేంద్రాలకు వెళ్ళలేని స్థితిలో ఉన్న దివ్యాంగులు, వయోవృద్ధులకు తమ ఇంటి వద్దనే ఓటు వేసేవవకాశం కల్పించినందుకు సంబరపడుతున్నారు. 85 సంవత్సరాల వయస్సు పైబడిన వారు, దివ్యాంగులు పోలింగ్ కేంద్రానికి వెళ్ళలేని వారికి ఎన్నికల కమిషన్ హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఈ హోమ్ ఓటింగ్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. శుక్రవారం ఉదయం వనపర్తి పట్టణంలోని గాంధీ నగర్ వార్డు నెంబర్ 18 లో నివాసముంటున్న మాధవి భర్త పేరు శివాజీ దివ్యాంగురాలు హోమ్ ఓటింగ్ సిబ్బంది తన ఇంటి వద్దకు వచ్చి ఓటు వేయించుకొని పోవడంపై సంతోషాన్ని వెలిబుచ్చారు. తాను నడవలేనని కనీసం కుర్చీలో సైతం కుర్చోలేనని అన్నారు. నాకు ఓటు ఉన్నా ఓటు వేయలేదని బాధ పడేదనీ కానీ ఎన్నికల కమిషన్, జిల్లా యంత్రాంగం చొరవతో ఈ రోజు నాకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేశానని సంతోషం వ్యక్తం చేశారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనేది తన అభిమతమని పేర్కొన్నారు

## పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

### -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము

**పానగల్, మేజర్‌న్యూస్:** గ్రామపంచాయతీలలో పరిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న సిబ్బందికి గత ఆరు నెలలుగా ఇవ్వాల్సిన వేతనాలను వెంటనే ప్రభుత్వం చెల్లించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము డిమాండ్ చేశారు. శుక్రవారం అయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం గ్రామాలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా గ్రామపంచాయతీ కార్మికులకు పని భారాన్ని తగ్గించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేసి వేతనాలు చెల్లించాలని కోరారు. కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానం రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ తదితర సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని సూర్యవంశం రాము కోరారు. గ్రామపంచాయతీ కార్మికులకు ఆరు నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించకపోవడం దారునమని బకాయిలను వెంటనే చెల్లించి ఇకమీదట ప్రతి నెల మొదటి వారంలో పంచాయతీ కార్మికులకు వేతనాలు ఇవ్వాలని కోరారు.

## సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌లోకి భారీగా వలసలు

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి





**చిన్నచింతకుంట, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్‌తోనే ప్రజాపాలన సాధ్యమని తెలంగాణ ప్రజలు నమ్మి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయమని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తెలిపారు శుక్రవారం దమగ్నాపూర్ గ్రామము లోని తన స్వగృహంలో చిన్న చింతకుంట మండలంలోని బండర్ పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కురువ యాదవ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు వెంకటప్ప హనుమంతు చారి కురువ గోపాల్ దావుద్ తో పాటు 20 మంది కార్యకర్తలు లాల్ కోట బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మాజీ ఉపసర్పంచ్ భాస్కర్ బి నాయకులు కృష్ణయ్య మఠం రాజు రసూల్ 24 మంది కార్యకర్తలు పర్దిపూర్ గ్రామానికి చెందిన బిజెపి మాజీ ఎంపీటీసీ భర్త శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరుతున్నారని ఆయన తెలిపారు.రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేస్తానని ఆయన తెలిపారు.రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సంఘటితంగా పనిచేసే పార్టీ గెలుపుకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అప్పంపల్లి సింగిల్ విండో చైర్మన్ సురేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు హనుమంతు రెడ్డి నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలోని హనుమాన్ల గడ్డ కాలనీ చెందిన మాల ఉత్తరేణి అమ్మ(47) అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగారెడ్డి 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు హనుమాన్ల గడ్డ కాలనీ చెందిన ఉత్తరేణిమ్మ మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో స్పందించి రూపాయలను పంపించగా ఆ కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వెంకటయ్య శాంతయ్య మెకానిక్ శంకర్ మేస్త్రి శివ వంకాయ కృష్ణయ్య ఉప్పరి యాదగిరి తెలుగు బాలయ్య శివాలు వెంకటేష్ శ్రీరాములు వెంకటయ్య వెంకట రాములు తిరుపతయ్య తదితరులున్నారు

## పోలీస్ తనిఖీల్లో 4,21,000/- రూపాయలు సీజ్



**గద్వాల మేజర్ న్యూస్ :** లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో 4,21,000/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్, తెలిపారు. గట్టు మండల కేంద్రములో నిర్వహించిన వాహన తనిఖీలో 2,49,000/- రూపాయలు, బల్గెర చెక్ పోస్టు వద్ద చేపట్టిన వాహన తనిఖీలో 92,000/- రూపాయలు, రాజోలి మండల కేంద్రంలో నిర్వహించిన వాహన తనిఖీలో 80,000/- రూపాయలు, మొత్తం 4,21,000/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు, పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గద్వాల్, అలంపూర్ నియోజకవర్గాలకు సంబంధించి అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలు నందు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల సప్లమెంటరి ర్యాండమైజేషన్ నిర్వహించడంజరిగిందని అన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల సంఖ్య 20 మంది ఉన్నందున అదనంగా 888 బ్యాలెట్ యూనిట్లు అవసరం మేరకు సప్లమెంటరీ రాండమైజేషన్ నిర్వహించడం జరిగిందని, జిల్లాలోని గద్వాల నియోజకవర్గానికి 378 బ్యాలట్ యూనిట్లు, అలంపూర్ నియోజక వర్గానికి 363 మొత్తం 741 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు మిగిలిన బ్యాలెట్ యూనిట్లు జిల్లా ఎన్నికల అధికారి ఆధీనంలో రిజర్వ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) ముసిని వెంకటేశ్వర్లు, ఆర్.డి.ఓ రాంచందర్, ఎన్నికల సూపరింటెండెంట్ నరేష్ , వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, రాహుల్ గాంధీ పర్యటన సభాస్థలి, హెలిపాడ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ





**గద్వాల మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా సభాస్థలి హెలిపాడ్ ప్రదేశాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రితిరాజ్, ఐపీఎస్ పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో బాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,రాహుల్ గాంధీ ఎర్రవల్లి చౌరస్తా లో ఆదివారం జరుగు భారీ బహిరంగ సభకు రానున్న సందర్భంగా హెలిప్యాడ్, వి ఐ పి పార్కింగ్, ట్రాఫిక్ రూట్లు సభా స్థలికి వచ్చి వెళ్లే దారులు, జనరల్ పార్కింగ్ ప్రదేశాలను జిల్లా ఎస్పీ రితిరాజ్, పరిశీలించారు. ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ కె.గుణ శేఖర్, 10వ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, డి.ఎస్పీ సత్యనారాయణ, సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్, ఆలంపూర్ సి ఐ రవి బాబు, అర్ ఐ వెంకటేష్, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని నారాయణపేట, మక్తల్ అసెంబ్లీ సెగ్మెంట్‌ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను,ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి ఈనెల 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించు కోవాలని సూచించారు. ఆపాఠశాలలో మొదటి అంతస్తులో నారాయణపేట నియోజకవర్గానికి సంబంధించిన రెండు పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ బూత్‌లు, రెండవ అంతస్తులో మక్తల్ నియోజకవర్గానికి సంబంధించిన నాలుగు పోలింగ్ బూత్‌లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. సెంటర్‌లో పలికి సెల్‌ఫోన్లను అనుమతించరాదని అక్కడి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఆయన జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ ఆవరణలోని ఓ గదిలో ఏర్పాటు చేయనున్న పోస్టల్ బ్యాలెట్‌ల స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ కిటికీలు, తలుపులు పటిష్ఠంగా ఉన్నాయా? లేదా? అని లేనట్లైతే అధికారులు సరి చూసుకోవాలని, స్ట్రాంగ్ రూమ్ బయట, లోపల సీసీ కెమెరాలను మర్చాలని అక్కడి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఉట్కూర్, ధన్వాడ, మరికల్ తహసిల్దార్లు పాల్గొన్నారు.





# నీట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

## - నీట్ యూజీ ఎగ్జామ్ కోఆర్డినేటర్ వి .వెంకటేశ్వరరావు

**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మే 5వ తేదీ, ఆదివారం నాడు జరగనున్న నీట్(%ఖ+%) - 2024కు గాను గద్వాల్ జిల్లాలో మొత్తం 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారని, ఇటిక్యాల మండలం ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి పాఠశాలలోలి200 మంది అభ్యర్థులు, అలంపూర్ లోని మాంటిస్సోరి పాఠశాలలో 312 మంది అభ్యర్థులు, వడ్డేపల్లి మండలం శాంతినగర్ లోని రాఘవేంద్ర హైస్కూల్ నందు 288 మంది విద్యార్థులు, వీరపురంలోని %ూ=% విద్యానికేతన్ నందు 312 మంది అభ్యర్థులు మొత్తంగా గద్వాల్ జిల్లాలో 1112 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు ఎర్రవల్లి సరస్వతి పాఠశాల ప్రిన్సిపాల్, గద్వాల్ సిటీ నీట్(%ఖ+%) ఎగ్జామ్ కో ఆర్డినేటర్ వి. వెంకటేశ్వర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5.20 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1-30 గంటల వరకు విద్యార్థులను పరీక్షా కేంద్రాలలోకి అనుమతిస్తున్నట్లు, ఒంటి గంట ముప్పై నిమిషాల తర్వాత విద్యార్థులను పరీక్ష కేంద్రంలోనికి అనుమతించబడరని ఈ విషయాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. కావున విద్యార్థులు వీలైతే ఒకరోజు ముందుగా పరీక్షా కేంద్రాలను సందర్శించగలరు. అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో కూడా వెంట తీసుకురాగలరు. అభ్యర్థులు ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రం లోపల కింది వస్తువులను తీసుకెళ్లడానికి అనుమతించరు. 1. అభ్యర్థులను బయోమెట్రిక్ ద్వారా, మెటల్ డిటెక్టర్ల సహాయంతో చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష గదిలోకి అనుమతిస్తారు 2. టెక్స్టువల్ మెటీరియల్, ఏదైనా స్టేషనరీ వస్తువు, జామెట్రీ/పెన్సిల్ బాక్స్. ప్లాస్టిక్ పర్సు, కాలిక్యులేటర్, పెన్, స్కేల్, రైటింగ్ ప్యాడ్, పెన్ డ్రైవ్‌లు,ఎరేజర్, కాలిక్యులేటర్, లాగ్ టేబుల్, ఎలక్ట్రానిక్ పెన్/స్కానర్ మొదలైనవి అనుమతించారు. 3.మొబైల్ ఫోన్, బ్లూటూత్, ఇయర్‌ఫోన్‌లు, మైక్రోఫోన్, వంటి ఏదైనా కమ్యూనికేషన్ పరికరం, పేజర్, హెల్త్ బ్యాండ్ మొదలైనవి అనుమతించారు. 4.వాలెట్, గాగుల్స్, హ్యాండ్‌బ్యాగ్‌లు, బెల్ట్, క్యాప్ మొదలైన ఇతర వస్తువులు, ఏదైనా వాచ్/రిస్ట్ వాచ్, బ్రాస్‌లెట్, కెమెరా మొదలైనవి నిషేధించబడినాయి. 5. ఏదైనా ఆభరణాలను ముందుగా తనిఖీ చేయించుకున్న తర్వాతనే అనుమతిస్తారు. 6.అభ్యర్థులు బ్లూటూత్, కెమెరా మొదలైన చిన్న కమ్యూనికేషన్ పరికరాలను దాచడానికి ఉపయోగించే ఫుల్ స్లీవ్‌లు, పెద్ద బటన్‌లు లేదా బ్యాడ్జ్‌లు, బ్రోచెస్ మొదలైనవి ధరించరాదు. అభ్యర్థి పరీక్షా కేంద్రం లోపల నిషేధించబడిన ఏదైనా వస్తువును కలిగి ఉన్నట్లయితే క్రమశిక్షణా రహితంగా పరిగణించబడుతుంది. మరియు అభ్యర్థిపై చర్య తీసుకోబడుతుంది. సంబంధిత నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులు పరీక్షా కేంద్రంలోనికి రావాలని గద్వాల్ సిటీ కోఆర్డినేటర్, ఎర్రవల్లి సరస్వతి స్కూల్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరావు తెలియచేసారు.

# జోగులాంబ గద్వాల జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధం

## - పాలన ప్రజలకు చేరువ చేసేందుకే జిల్లాల ఏర్పాటు - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమానికి సిద్ధమవుతామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కొట్లాడి సాధించుకొని తెచ్చుకున్న రాష్ట్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రజాభిష్టానం మేరకు జోగులాంబ గద్వాల జిల్లాను కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఆనాడు గద్వాల నియోజకవర్గంలో సబ్బండ వర్గాల ప్రజల పోరాటం ఫలితంగా 2016 అక్టోబర్ 16వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లాను సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలోని ప్రజలకు పరిపాలన సులభంగా ఉండాలని రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 33 జిల్లాలుగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు పరిపాలన సులభంగా జరిగే విధంగా ప్రతి జిల్లాకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎస్పీ కార్యాలయం, మెడికల్ కాలేజీ కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 140 రోజులకే పిచ్చి తుగ్లక్ పాలన తలపిస్తూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల 6 గ్యారంటీలకు అమలు పై, అభివృద్ధి పై దృష్టి పెట్టలేదు. ప్రజల సమస్యపై ఏనాడు కూడా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించలేదు. కానీ జిల్లాలను రద్దు చేయాలని కమిటీని ఏర్పాటు చేసి ప్రజలకు సులభంగా జరుగుతున్న పరిపాలనను మళ్లీ ఒకసారి పూర్వం ఏ విధంగా ఉండేదో అదే విధంగా వచ్చే విధంగా సీఎం కెసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. జిల్లాలను రద్దు చేస్తానన్న ఆలోచనను వెనక్కు తీసుకోవాలి. లేకపోతే భవిష్యత్తులో మరో ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. జిల్లాలను రద్దు చేసే ఆలోచన మానుకోవాలి. ప్రజా పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీ ల పైన దృష్టి పెట్టి ప్రజలను అభివృద్ధికి కృషి చేయాలని సూచిస్తున్నామన్నారు. జిల్లాను రద్దు చేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్ మురళి, నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, గద్వాల టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కురుమన్న, అన్వర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజులు రిమాండ్ : బిఎస్సై రాజశేఖర్

**చారకొండ: మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో వారం రోజుల క్రితం ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు పోలీస్టేషన్ వద్ద నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ లో దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బాల్ రాజు మద్యం సేవించి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డాడు. శుక్రవారం అతనిని కోర్టు కానిస్టేబుల్ సురేష్ గౌడ్ కల్వకుర్తి కోర్టులో హాజరు పరచగా జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ కావ్య బాల్ రాజుకు రెండు రోజులు రిమాండ్ విధించినట్లుఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలలో పత్రికా స్వేచ్ఛ ఒకటి

### - వాల్మీకి నేత కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు



**వనపర్తిటౌన్, మేజర్‌న్యూస్:** చీకటి ప్రపంచంలో జరుగుతున్న ఎన్నో గోరాలను నేరాలను తూర్పు తెల్లవారకముందే నిజాన్ని నిర్భయంగా నిస్వార్ధంగా స్వేచ్ఛగా ప్రజల ముందుకు తమ గళం తో కలం పట్టి నిజాలను వెలుగులోకి తీసుకొస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని ప్రజలందరూ జరుపుకుంటారని వాల్మీకి నేత కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు అన్నారు. ప్రపంచ పత్రికా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా తదితర అన్ని వర్గాల ఆశయాలను సమాన్వయం చేస్తూ సమాజ శ్రేయస్సు కోరుకునే పాత్రికేయ మిత్రులందరికీ ప్రపంచ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. పత్రికా స్వేచ్ఛ దినోత్సవం గురించి 1991లో మొదటి సారి యునెస్కో సమావేశంలో ప్రతిపాదన రాగా, 1993లో ఐక్యరాజ్యసమితి పత్రికా స్వేచ్ఛా దినోత్సవాన్ని మే3న జరపాలని నిర్ణయించిందని ఆయన తెలిపారు. అలా ప్రతి సంవత్సరం మే3న ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన గుర్తు చేశారు. ప్రపంచ స్థాయిలో మీడియా పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు. పత్రికా స్వేచ్ఛ పట్ల నిబద్ధతను గౌరవించాల్సిన అవసరాన్ని ప్రభుత్వాలకు గుర్తు చేస్తోందన్నారు. పత్రికా స్వేచ్ఛపై చర్చ జరగడానికి, అలాగే జర్నలిస్టులు ఎదుర్కొనే ఇబ్బందులు ప్రపంచానికి తెలియజేయడానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. అదేవిధంగా విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన జర్నలిస్టులకు ఈరోజు నివాళులర్పిస్తారని తెలిపారు. ప్రపంచ పత్రిక దినోత్సవాన్ని జరుపుకోవడానికి ముఖ్య కారణం ఆఫ్రికా జర్నలిస్టులే అని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడటంలో పత్రికా స్వేచ్ఛా పాత్ర, జర్నలిస్టులకు పాత్ర చాలా గొప్పదని ఆయన అన్నారు.

## మేకల కాపరి దాడిలో వ్యక్తి మృతి



**లింగాల, మేజర్ న్యూస్:** మామిడికాయల విషయంలో జరిగిన సంఘర్షణలో మేకల కాపరి దాడి చేయగా ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ పొలంలో జరిగింది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చెన్నంపల్లి గ్రామానికి చెందిన మల్లాజీ (38) తన అన్నకు చెందిన మామిడి తోటకు ప్రతిరోజు మాదిరిగానే శుక్రవారం వెళ్లాడు. పక్క పొలంలో ఉన్న మేకల కాపరి మేకలను మేపుతూ ఉండగా ఇద్దరి మధ్యన వాగ్వాదం చోటుచేసుకుంది. గత కొన్ని రోజుల నుంచి మేకల కాపరి మామిడి తోటకు వచ్చి మామిడికాయ తెంపుతూ మేకలను మేపుతున్నాడని తోటలోకి రావద్దని మేకల కాపరికి హెచ్చరించడంతో ఇద్దరి మధ్య మధ్యన గొడవలు జరుగుతున్నాయి. అదే క్రమంలో శుక్రవారం కూడా వీరి మధ్యన గొడవ జరిగింది దాన్ని మనసులో ఉంచుకొని తోట నుండి తిరిగి ఇంటికి వస్తున్న మల్లాజీపై మేకల కాపరి దాడి క్షణికమైన ఆవేశంలో చేయడంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య మమత ఇద్దరు పిల్లలు ఉన్నారు. సంఘటన స్థలానికి సిఐ రవీందర్ ఎస్సై జగన్మోహన్ పంచనామ నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 500 కు సిలిండర్ కావాలంటే కాంగ్రెస్‌కి వేయండి 2500 కావాలంటే బిజెపికి వేయండి...!

### - ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి

### - బాలనగర్ మండల కేంద్రంలో కార్నర్ మీటింగ్



**బాలానగర్ మేజర్ న్యూస్ :** 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ కావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఎంపీ ఎన్నికల్లో ఓటు వేయాలని అదే 2500 రూపాయలకు కావాలంటే బిజెపి పార్టీకి ఓటు వేసుకోవాలని ! మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. శుక్రవారం ఈ మేరకు బాలనగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్లో స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతే ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. గతంలో ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్లు మాత్రమే గ్రామాల్లో ఉన్నాయని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని ! ఆరోపించారు. గత ఎంపీగా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు ఏనాడు కూడా మంచి చేయలేదని ! కనీసం ప్రజలను నేరుగా కలుసుకోలేక పోయారని ! ఆరోపించారు. పదేళ్లపాటు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పటికీ ఏ ఒక్క వర్గానికి తగిన న్యాయం చేయలేదని అన్నారు. ప్రతి ఒక్కరి అకౌంట్లో 15 లక్షల రూపాయలను జమ చేస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రైతు రుణమాఫీ చేయడంతో పాటు ఉపాధి హామీ పథకం ద్వారా 400 రూపాయలను అందజేస్తామని తెలిపారు. ఉపాధి హామీ కూలి ద్వారా ప్రస్తుతం పొందుతున్న 100 రోజులకు అదనంగా మరో 50 రోజులు జోడించి 150 రోజుల పని దినాలు కల్పిస్తామని భరోసనిచ్చారు. పనిచేసే నాలాంటి యువతరానికి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ఎంపీగా గెలుపొందితే ప్రజల రుణం తీర్చుకుంటానని ఈ సందర్భంగా వంశి చందర్ రెడ్డి రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మామిడి గుట్ట శంకర్ నాయక్ ఆది రమణ రెడ్డి శివకుమార్ తిరుపతి వెంకటేశ్వర్ రెడ్డి సాధు వెంకట్రెడ్డి దత్తాత్రేయ హరి సింగ్ నాయక్ బద్రు నాయక్ అనసూయ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇక చీకటి రోజులు పోయినవి - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇక చీకటి రోజులు పోయినవి అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం హన్వాడ మండలం ఎల్లంబాయి తాండాలో పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గడిచిన పది సంవత్సరాలు రాష్ట్ర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మన పాలమూరు అభివృద్ధి ని మరిచిపోయారు అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ గిరిజన బంజారా ఆదివాసీ ల ఇంటి పార్టీ అని ఆయన చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, అలాగే ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ పార్టీ పేదలకు సంవత్సరానికి 4 వేల ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఇండ్లు లేని నిరుపేదలకు అందరికీ ఇండ్లు ఇస్తామని, ఉపాధి హామీ పథకం 4 వందల రూపాయల కు పెంచుతామని , పంద్రాగస్టు లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. చదువుకున్న నిరుపేదలకు జాబ్ క్యాలెండర్ ఇచ్చి వేల సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మన పాలమూరు బిడ్డ కాబట్టి కావాల్సిన నిధులను మనం తెచ్చుకుని అభివృద్ధి చేసుకుందామని ఆయన చెప్పారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మారేపల్లి సురేందర్ రెడ్డి, ఎన్ పి వెంకటేష్, లక్ష్మణ్ నాయక్, నవనీత , యాదిరెడ్డి, రఘుపతి రెడ్డి, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు

### - 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం - 150 కిలోల బెల్లం, 16 లీటర్ల నాటు సారా స్వాధీనం

### - ఐదు మందిపై కేసు నమోదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గుడుంబా స్థావరాలపై కల్వకుర్తి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కొత్త తండా, వంగూరు మండలంలోని రంగాపూర్ తండాలో శుక్రవారం ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. దాడులలో 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి ,150 కిలోల బెల్లం, 16 లీటర్ల నాటు సారా స్వాధీనపరచుకొని ఐదుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సి ఐ వెంకట్ రెడ్డి వెల్లడించారు, అదేవిధంగా నలుగురు వ్యక్తులను కల్వకుర్తి తహసిల్దార్ ఇబ్రహీం ముందు బైండోవర్ చేసినట్లు సిఐ పేర్కొన్నారు, లోక్ సభ ఎన్నికల నియమావాలి అమలులో భాగంగా నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగింది తెలిపారు, ఎవరైనా నాటు సారా తయారుచేసిన, విక్రయించిన, బెల్లం సరఫరా చేసిన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ వెంకట్ రెడ్డి హెచ్చరించారు, ఎక్కడైనా నాటు సార స్థావరాలు ఉన్నాయని తెలిస్తే సమాచార ఇవ్వాలని ప్రజలకు సూచించారు, దాడులలో ఎస్ఐ వివేక్, సిబ్బంది మహేష్, రఘు, పరశురాం, కృష్ణవేణి, మాధవి తదితరులు ఉన్నారు.

## దేశంలో రైతుల గురించి మాట్లాడే హక్కు కేవలం బీజేపీకే ఉంది : మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి



**గద్వాల మేజర్ న్యూస్ :** గద్వాల పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు కిసాన్ సమ్మాన్ కింద పెట్టుబడి నిధులిచ్చి ఆదుకున్నది కేంద్ర ప్రభుత్వం.ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నది కేంద్రం. అందుకే ఈ దేశంలో రైతుల గురించి మాట్లాడే హక్కు కేవలం బీజేపీకే ఉందన్ని స్పష్టం చేశారు. రైతులంతా బీజేపీ ప్రభుత్వానికి బాసటగా నిలవాలి .రైతులను నిండా ముంచిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పాలనలో రైతుల కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయి.. ఓ సామాన్య కుటుంబంలో పుట్టిన మోదీ గత పదేళ్ల తన పాలనలో రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. అందులో భాగంగానే రైతులకు ఏడాదికి 6000 పెట్టుబడి సాయం ఇచ్చాం. ఎరువుల కొనుగోళ్లపై 25000 వరకు సబ్సిడీ నిధులిచ్చాం. మోదీ పదేళ్లపాలనలో రైతుల సుభిక్షంగా ఉన్నారు. మోసం చేసిందే కాంగ్రెస్. రైతులకు రుణమాఫీ ఇవ్వలేదు. 15000 రైతుబంధు ఇవ్వలేదు ధాన్యం కొనేదిక్కే లేదు, బోనస్ అసలే లేదు. వీళ్ల మాది ప్రజాప్రభుత్వం అని చెప్పకోవడం సిగ్గుచేటు. నాగర్కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ ను ఆశీర్వధించి నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపర్చాలని అభ్యర్తించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, పార్లమెంట్ ఇంచార్జ్ అశోక్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాముడు, సీనియర్ నాయకులు రాజగోపాల్, జక్కా రఘునందన్, రాజశేఖర్ శర్మ, అనిల్, కౌన్సిలర్ రజక జయశ్రీ,తదితరులు ఉన్నారు.

## చికిత్స పొందుతూ మహిళా మృతి



**గోపాలపేట మేజర్‌న్యూస్:** గోపాలపేట మండల కేంద్రంలో మాల ఈశ్వరమ్మ (56) మహబూబ్నగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై హరిప్రసాద్ తెలిపారు వివరాలు ఇలా ఉన్నాయి గ్రామానికి చెందిన మాల ఈశ్వరమ్మ భర్త 20 సంవత్సరాల క్రితం మృతి చెందడంతో గత నాలుగు సంవత్సరాలు క్రితం షుగర్ వ్యాధితో బాధపడుతూ ఉండేదని ఆర్థిక ఇబ్బంది పిల్లలు భర్త లేరనే మానసిక శోభతో గురువారం రాత్రి అతిగా కల్లు సేవించి ఇంట్లో పడి ఉండడంతో సమీప బందు ప్రవీణ్ కుమార్ గుర్తించి వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో మహబూబ్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు శవాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు

## ఎయిడ్స్ పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

### - కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డి. శ్రీపతినాయుడు




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్థానిక మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ నిర్మూలనలో యుకత యొక్క పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలు, రక్తదానం ఒక జీవన దానం' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ డాక్టర్. డి. శ్రీపతినాయుడు మాట్లడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల విద్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని, యువత ఎయిడ్స్ వ్యాధి గురించి తెలుసుకొని సమాజంలోని నిరక్షరాస్తులకు అవగాహన కలిగించాలని వివరించారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ హరినాథ్ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి ముఖ్యంగా యువతకు సురక్షితం కాని సంభోగాల వల్ల, ముఖ్యంగా ఒకరి కంటే ఎక్కువ మందితో సంభోగంలో పాల్గొనడం వల్ల, రక్త మార్పిడి వల్ల తల్లి నుండి బిడ్డకు, కలుషిత సిరంజీల వల్ల సంక్రమిస్తుందని వివరించారు. ఎయిడ్స్ పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన, వకృత్వ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కామర్స్ హెచ్ఓడి నర్సింహులు., సీనియర్ అధ్యాపకులు శివారెడ్డి, సత్యన్న, మనోజ్ కుమార్, నాగభూషణం, శ్రీనివాస్, రెడ్ రిబ్బన్ క్లబ్ మెంబర్ నరేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## హెూమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి డివిజన్ పరిధిలో నిర్వహించిన హెూం ఓటింగ్ ప్రక్రియ శుక్రవారం ప్రారంభించారు. హెూం ఓటింగ్ కార్యక్రమంలో 77 మంది వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు, 24 మంది ఉద్యోగులు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి శ్రీను నాయక్ తెలిపారు. హెూమ్ ఓటింగ్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహిస్తు న్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జిల్లాలో రైతులకు ఎరువుల కొరత రానివ్వదు - జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లాలోని రైతులకు అవసరమైన ఎరువుల కొరత రానివ్వకుండా డీలర్లు, దుకాణదారులు తమ వద్ద ఎరువుల స్టాకును అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రానున్న వర్షాకాలానికి జిల్లాలోని రైతులకు ఎరువుల కొరత లేకుండా దుకాణదారులు డీలర్లతో జిల్లాస్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఉదయ్ కుమార్, మాట్లాడుతూ రానున్న వర్షాకాలానికి రైతులకు ఎరువుల కొరత రాకుండా జిల్లా స్థాయి ఎరువుల పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో రైతులకు అవసరమైన ఎరువుల నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడా కొరత లేకుండా అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మేరకు నిల్వలను అందుబాటులో ఉంచాలన్నారు. 2024-25, సంవత్సరానికి లక్షా ముప్పై వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయడం జరిగిందని తెలిపినారు. సంవత్సరంలో రైతులకు ఎటువంటి ఎరువుల కొరత లేకుండా, నాణ్యమైన ఎరువులు సకాలంలో అందించలని ఎరువులు %ూశీ% మెషీన్ల ద్వారానే అమ్మాలని తెలిపారు. కంపెనీలు 60% యూరియా ఎరువులను మార్క్ ఫెడ్ కు ఇవ్వాలని, 40% యూరియా ఎరువులు ప్రైవేటు డీలర్లకు ఇవ్వాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు ముఖ్యంగా యూరియా కొరత రాకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. హెూల్ సేల్ డీలర్లు, రిటైల్ డీలర్లు రైతులకు నాణ్యమైన ఎరువులు %వీ=ూ% ధరలకు మించకుండా అమ్మాలని చెప్పారు. జిల్లాలోని 450 ఎరువుల దుకాణాలు నియమాలకు లోబడి పని చేయాలని ఆదేశించారు. ఆదేశాలు పాటించని డీలర్ల లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుంది అన్నారు. %ూూ% లు వారికి నిర్దేశించిన 240 ఎరువుల నమూనాలు తీసి ఎరువుల నాణ్యత పరీక్ష కొరకు హైదరాబాద్ కు పంపాలని తెలిపారు. జిల్లాలోని %ూణూ% లు, %ూూ% లు ఎరువులకు సంబంధించిన కార్యక్రమాలు ఎటువంటి ఆలస్యం చేయకూడదని, నిర్లక్ష్యం వహించిన అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలో ఎరువుల కొరత లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ సూచించారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ అధికారి, జిల్లా కార్యాలయం అధికారులు, మార్క్ ఫెడ్ అధికారి, ఎరువుల కంపెనీల మార్కెటింగ్ అధికారులు, జిల్లాలోని ఎరువుల హెూల్ సేల్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి చైర్ పర్సన్ సరితను మర్యాద పూర్వకంగా కలిసిన అఖిలభారత ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు





**గద్వాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెడ్పి చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మర్యాద పూర్వకంగా అఖిలభారత ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు,శ్రీనివాస్ యాదవ్, మహ్మద్ చాంద్,కృష్ణ గౌడ్, మాల మహానాడు శ్రీనివాసులు కలిశారు. అంతకుముందు పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిచిన మల్లు రవి కి మద్దతుగా విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బి.ఎస్ కేశవ్ తో కలిసి అఖిలభారత ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటీ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వర్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ ప్రజలను బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఓటు బ్యాంక్ గా వాడుకుంటుందే తప్ప అట్టడుగు వర్గాల అభివృద్ధికి కృషి చేయలేదని, బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమం అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని తెలంగాణ రాష్ట్రములో ఏవిధంగా అధికారంలోకి తెచ్చుకున్నామో,కేంద్రంలో కుడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నెందుకు గాను పార్లమెంటు అభ్యర్థులను అధిక సంఖ్యలో గెలుపుచుకోవాల్సిన అవసరం ప్రతిఒక్కరిపై ఉందన్నారు...బిజెపి కేంద్రంలో మరోసారి అధికారంలోకి వస్తే రాజ్యాంగ మర్చడమే కాకుండా రిజర్వేషన్ లను పూర్తిగా తొలగించి అట్టడుగు వర్గాల ప్రజలను అందల్సిన రాజ్యాంగ ఫలితాలను ప్రజలకు అందకుండా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నరహరి గౌడ్,నాగేంద్ర యాదవ్, తిమోతి, జమ్మిచేడు ఆనంద్, అమరావాయి కృష్ణారెడ్డి,అల్వాల రాజశేఖరరెడ్డి, హనీఫ్,కరాటే సత్యం,బాలు,రాఘవేంద్ర,సత్యం,రవీందర్ రెడ్డి, జమ్మన్న తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాల పై ప్రతి ఒక్కరు అవగహన కలిగి ఉండాలి : గద్వాల్ రూరల్ ఎస్సై పర్వతాలు





**గద్వాల మేజర్ న్యూస్ :** సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త కొత్త మార్గాలలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు జాగ్రత్త గా ఉండాలని, డబ్బులు పోయాక బాధపడటం కంటే ముందే జాగ్రత్తగా ఉండటం మంచిదని గద్వాల్ రూరల్ ఎస్సై పర్వతాలు అన్నారు. జిల్లా ఎస్పీ రితిరాజ్, ఆదేశాల గద్వాల్ మండలంలో ని కొత్తపల్లి గ్రామంలో సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, ప్రజలు వాటికీ గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ు కొత్త కొత్త సాంకేతిక పరిజ్ఞానం తో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని, డబ్బుల పోయాక బాధపడటం కంటే అవగాహనా తో వ్యవహరించి జాగ్రత్త గా ఉండాలని అన్నారు. ముఖ్యంగా బ్యాంక్ అదికారులు ఎవరు కూడా ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడగరు అనే విషయాలను గుర్తించాలని ,బ్యాంక్ వారు ఏలాంటి మెసేజ్ లు గాని, లింక్స్ పంపరని గ్రహించాలని, ఏమైన సందేహాలు ఉంటే బ్యాంక్ కు వెళ్లి నిర్ధారించుకోవాలి అని అన్నారు. అలాగే పెండింగ్ బిల్లుల కోసం ఏదైనా ప్రభుత్వ శాఖ వారు ఫోన్ చేసి ఓటీపీ వివరాలు అడుగరనే విషయన్ని గ్రహించాలని అన్నారు. ప్రజలు ,గ్రూప్ లలో లేదా వ్యక్తిగత నెంబర్ లకు అపరిచిత వ్యక్తుల నుండి ఎస్ఎంఎస్, ఇమెయిల్స్ ద్వారా గాని,వాట్సాప్ ,ట్విట్టర్ ద్వారా వచ్చే బ్లూ కలర్ లింక్స్ ను క్లిక్ చేసి మోసపోవద్దని, అలా వచ్చే మెసేజ్ లకు స్పందించవద్దు, చిన్న చిన్న తప్పిదాలతో తాము కష్ట పడి సంపాదించిన డబ్బును పోగొట్టుకోవద్దని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా ఈ మధ్య కాలంలో ఐపీల్ క్రికెట్ సందర్భంగా యువత ఐపీల్ డ్రీమ్ లేవెన్ అప్లికేషన్ లో ఇన్వెస్ట్మెంట్ పెట్టీ రెండు టీమ్ లలో బెస్ట్ ఒక టీమ్ను సెలెక్ట్ చేసుకుంటారని వారు ఆడే ర్యాంకు ను బట్టీ తద్వారా పెట్టిన అమౌంట్ కు అదనంగా డబ్బుల వస్తు%శీ%టాయాని ఆ క్రమం లో సైబర్ నేరగాళ్లు అప్లికేషన్ లు పంపించి మేము మంచి టీం ను సెలక్ట్ చేస్తాము అని చెప్పి మన యూజర్ ఐడీ అడుగుతారని అవి మనం ఆశకు పోయి ఇచ్చినట్లు అయితే పలితంగా మన డేటా వాళ్ళకు వెళ్లిపోవడం డబ్బులు కోల్పోవడం జరుగుతుందని , మరో విధంగా ఫెడెక్స్ కొరియర్ పేరుతో మన ఫోన్ లకు కాల్ చేసి పోలీసులము అంటూ మీరు పెట్టిన ఆర్డర్ లో డ్రగ్స్ వచ్చాయని కావున మిమ్ములను అరెస్ట్ చేస్తామని లేడంటే డబ్బులు వేయాలని బెదిరిస్తారని ఎవరూ భయపడి డబ్బులు వేయవద్దు అనీ, వెంటనే లోకల్ పోలీస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆన్లైన్ లో తక్కువ రేటుకు విలువైన వస్తువులు వస్తాయంటే నమ్మి సైబర్ నేరాలకు గురి కావద్దని,అలాగే మిసో లో ఆన్లైన్ షాపింగ్ చేయడం వల్ల మీకు కొన్ని లక్షల లాటరీ తాకిందని అవి పంపడానికి కొత్త రిజిస్టర్ ఫీ అంటూ సైబర్ మోసగాళ్ళు మోసం చేసే ప్రయత్నం చేస్తారని అట్టి వాటి పై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే స్పందించి 1930 కి సమాచారం అందించి ఎన్ సి ఆర్ పి పోర్టల్ (www.cybercrime.gov.inలో ఫిర్యాదు చెయ్యాలని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే సైబర్ వారియర్స్ పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సైబర్ నేరగాళ్ల బ్యాంకు అకౌంట్ల ను ఫ్రీజింగ్ లో ఉంచడం జరుగుతుంది తరవాత కోర్టు ల అనుమతి ద్వారా ప్రాసెస్ చేసి బాధితులకు డబ్బులు తిరిగి ఇవ్వడం జరుగుతుందని, జిల్లా లో ఇప్పటి వరకు 36 వేల రూపాయలను రికవరీ చేసి బాధితులకు అప్పగించడం జరిగిందని అన్నారు. అనంతరం గంజాయి, కల్తీ కల్లు, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలను తెలియజేసే, దానికి సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ లను తెలియజేసే పోస్టర్ లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు బ్యాలట్ యూనిట్లు సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగింత

### - జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్




**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్:** నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల బరిలో 19 మంది అభ్యర్థులు పోటీలో నిలిచినందున అదనంగా 380 బ్యాలట్ యూనిట్లను ర్యాండమైజేషన్ పూర్తి చేసి వనపర్తి సహాయ రిటర్నింగ్ అధికారికి అప్పగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. శుక్రవారం ఆర్డీవో కార్యాలయ ఆవరణంలోని ఈ.వి.యం గోదాం నుండి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలట్ యూనిట్లను క్లోజ్ కంటైనర్‌లో పోలీస్ భద్రతతో చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్‌కు తరలించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి 19 మంది అభ్యర్థులు బరిలో ఉన్న నేపథ్యంలో అదనపు బ్యాలట్ యూనిట్ లు పెట్టవలసిన అవసరం ఏర్పడిందని తెలిపారు. జిల్లా సహాయ రిటర్నింగ్ అధికారి యం. నగేష్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, భాజపా ప్రతినిధులు దాసరాజు ప్రవీణ్, సీపీఎం ప్రతినిధి పరమేశ్వరాచారి, తెదేపా ప్రతినిధి శంకర్, బీఆర్ఎస్ ప్రతినిధి జమీల్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీల శాతం పెంచాలి

### - పని ప్రదేశాలలో వసతులు కల్పించాలి

### - పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ పి. రవీందర్




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో కూలీల శాతం పెంచాలని పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ పి. రవీందర్ తెలిపారు. కల్వకుర్తిలోని ఈ జి ఎస్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీవోలు ఈసీ, టిఎలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి డిప్యూటీ కమిషనర్ పి. రవీందర్ అధ్యక్షతన జరిగింది, గ్రామాలలో పనికి వస్తున్న కూలీల తగ్గుదలపై కారణాలు తెలుసుకున్నారు, తక్కువ కూలీలు వస్తున్నా మండలాలలో ఎంపీడీవోలు, ఏపీవోలు, ఈసీ, టీఏలు ప్రత్యేక చొరవ చూపి వారం రోజుల్లోనే కూలీల శాతం పెంచాలని ఆదేశించారు, కూలీలకు ఇబ్బందులు తలెత్తకుండా నీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని సూచించారు, అదేవిధంగా గ్రామాలలో ఎండ తీవ్రతను బట్టి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు, ఈ సమావేశంలో జెడ్పి సీఈవో దేవ సహాయం, సిఆర్డీ, కృష్ణమూర్తి, డిఆర్డిఓ చిన్న ఓబులేష్, డిపిఓ, వి.కృష్ణ, డిఎల్‌పిఓ, శ్యాంసుందర్, ఎంపీడీవో వెంకట్రాములు, వివిధ మండలాల ఎంపీడీవోలు, ఎంపిఓ దేవేందర్, వివిధ మండలాల ఎంపీఓలు, ఏపీవోలు, ఈసీలు, టి ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా - జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేటటౌన్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నియమావళిని, జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని సోషల్ మీడియా సైట్ల పై ప్రత్యేక నిఘా ఉంచాం, ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున పౌరులు బాధ్యతగా నడుచుకోవాలి అని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ద్వారా పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షణ చేయడం జరుగుతుందని కావున సోషల్ మీడియాలో ఎవరైనా ఇతర వ్యక్తులను, రాజకీయ పార్టీలను ఉద్దేశించి, కొన్ని వర్గాలను, కులాల పై అనుచిత వ్యాఖ్యలు వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ మొదలగు వాటిలో అనుచితమైన వాఖ్యలు, అనుచిత పోస్టింగ్ లు పెడితే అలాంటి వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కావున ప్రజలందరూ ఈ విషయాన్ని దృష్టి లో ఉంచుకోవాలని ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్పీ కోరారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ జాగ్రత్తగా నిర్వహించాలి

### - పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ను జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ప్రెసైడింగ్, అసిస్టెంట్ ప్రెసైడింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గద్వాల సెగ్మెంట్, డిపిఆర్ఓ కార్యాలయంలో అలంపూర్ సెగ్మెంట్ కు సంబంధించి ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అసెంబ్లీ సెగ్మెంట్ ల పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను, ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం నుండి మే 8 వరకు నిర్వహించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం ఓటింగ్ సరళి పరిశీలించారు. ఓటింగ్ ప్రక్రియ సజావుగా, సాఫీగా జరిగేలా జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, ముసిని వెంకటేశ్వర్లు, ఆర్డీఓ రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందేందుకు కృషి

### - కుందూరు విద్వాన్ రెడ్డి సరస్వతీ విద్యాపీఠం క్షేత్ర సేవా ప్రముఖ్

### - ఘనంగా వనవాసీ ఏకల్ విద్యాలయ విద్యార్థుల వార్షికోత్సవం - పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం వనవాసీ ఏకల్ విద్యాలయ విద్యార్థుల వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగిందని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి క్రాంతి కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుందూరు విద్వాన్ రెడ్డి సరస్వతీ విద్యాపీఠం క్షేత్ర సేవా ప్రముఖ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ విద్యాపీఠం ద్వారా నడపబడుచున్న సరస్వతీ విద్యా మందిరాలు సంస్కారం, విలువలు,దేశభక్తి గల విద్యను అందిస్తుందని అడవి ప్రాంతంలో నివసించే చెంచు ఆదివాసీ పిల్లలు కూడా సమాజంలో అందరిలాగే చదువుకునే విధంగా సరస్వతీ విద్యాపీఠం ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న చెంచు గ్రామాలలో ఏకల్ విద్యాలయాలు ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నామని అన్నారు వెనుకబడిన ప్రాంతాలలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మరియు జనహిత విద్యా కార్యక్రమాలు చేపట్టి విద్యార్థులకు కనీస చదువు అందించాలని ఉద్దేశంతో ఏకల్ విద్యాలయాలు ఏర్పాటు చేశామని అన్నారు. భారతదేశంలో నిజాయితీగా జీవించేది చెంచులే అని అన్నారు అలాంటి సమాజానికి అడవులలో ఉన్న వారికి గురుకులాలు,ఆశ్రమ పాఠశాలలో చదివే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ఆదివాసీ విద్యార్థులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే జ్ఞానాన్ని అందించే బాధ్యత విద్యాపీఠం తీసుకుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కె.బాలరాజు మిర్యాల సుధాకరయ్య, కేతపల్లి వెంకటేష్, కట్ట ప్రభాకర్ రెడ్డి, వెంకటేశ్వర శర్మ,కోట భాస్కర్,గార్లపాటి పాండురంగం, కంచెర్ల ఆనంద్ కుమార్, మాధవి మండికారి బాలాజీ, లక్ష్మీ నరసింహ్మ, నారాయణ ఆచార్య బృందం ఇందిరమ్మ, క్రాంతి కుమార్, లావణ్య, స్వప్న, ఉదయ కుమారి, మాధవి తదితరులు పాల్గొన్నారు

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో పి.డి.ఎస్ బియ్యం పట్టివేత



**నారాయణపేటటౌన్, మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం సుభాష్ రోడ్ లోని నర్సింలు, అనంతయ్య లకు చెందిన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ బియ్యం నిల్వ ఉంచినందున పక్క సమాచారం తో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 4.08 క్వింటాళ్ల పిడిఎఫ్ రైస్ పట్టుకుని పోలీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన నర్సింహులు, అనంతయ్య ల పై డిటీ పంచనామానంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

**నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల**

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

**9059897456, 9440126456**